2. పై పదహారించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూలు కొరకు గాను 30—4—79వ తారీఖున సాయంత్రము 5—00 గంటల వరకు స్వీకరింపబడును. పై తరువాత వచ్చిన దరఖాస్తులు గమనింపబడవు.

3. అర్హతగల దరఖాస్తుదారులకు 4—5—79వ తారీఖు నుండి 9—5—79వ తారీఖు వరకు ఆఫీసు పనిచేయు కాలములో టెండరు షెడ్యూలు యివ్వబడును. టెండరు షెడ్యూల్సు పోస్టులో ఎట్టి పరిస్థితులలోను పంపబడవు.

4. (3)వ కాలములో కవరపరచిన ప్రభుత్వ ధరావత్తు సొమ్ము 843 సివిల్ డిపాజిట్స్—1 రెవిన్యూడిపాజిట్స్‌కు ఆయా పనులకెదురుగా 5వ కాలములో పైన పదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఖాతాకు జమకట్టవలయును. క్రాసు డిమాండు డ్రాఫ్టులుకూడా అంగీకరించబడును. చెక్కులు గాని మరి ఏ ఇతర డ్రాఫ్టులు గాని అంగీకరించబడవు. బ్యాంకు గ్యారంటి ద్వారా 4వ కాలములో జమపరచవలసిన సొమ్ము క్రాసు డిమాండు డ్రాఫ్టు ద్వారా ప్రభుత్వ ధరావత్తు కట్టిన రీతిగానే అగ్రిమెంటు వ్రాయునపుడువలె జమపరచవచ్చును. చీఫ్ ఇంజనీయరు రహదారులు భవనముల శాఖ వారికి, ఒకేసారిగా, 50,000 రూపాయలు ధరావత్తు సొమ్ము కట్టి, తదనుగుణ పదుపాయములు పొంది ఉన్నవారు, 3వ కాలములో కవరపరచిన ధరావత్తు సొమ్ములో 2/3వ వంతు కట్టిన చాలును.

5. ఆలస్యముగా గాని, ప్రభుత్వ ధరావత్తు లేకుండా గాని సమర్పించబడిన టెండరులు అచ్చితముగా నిరాకరించబడును.

6. ఏ అవాంతర కారణములచేతనైనను టెండరు స్వీకరింపు తేదీన కార్యాలయము మూయబడిన ఎడల టెండరు తిరిగి కార్యాలయము పనిచేయు రోజున విప్పి కరించబడిన వేళయందు స్వీకరించబడుదును.

7. సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రజాపనుల రహదారులు భవనముల శాఖ కర్నూలుశాఖ ఏ టెండరు ఆమోదము అన్ని టెండర్లను ఏ కారణము కుదహరించకయే నిరాకరించుటకు సర్వాధికారము కల్గియున్నారు.

క్ర.నెం.	పని పేరు	ప్రభుత్వ ధరావతు సొమ్ము: డబ్బా రూపేణ డిమాండ్ డ్రాఫ్టు ద్వారా	బ్యాంకుగారంటీ ద్వారా అగ్రిమెంటు ప్రాయు నము యమున	ధరావత్తు సొమ్ము పెట్టి అగ్రిమెంటు వ్రాయునపుడు ఇంజనీరు నిబంధనలు	టెండరు షెడ్యూలుతోటు అమ్మబడు పత్రములో మా	[illegible]	[illegible]	పనికి టెండరు పెట్టుటకు అర్హత కల్గిన కంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	
[illegible]	[illegible] (జిల్లా [illegible] (జి.ఎం.68/రిటండి 70/0) [illegible] 311—850 మండి 322.00							
[illegible]	[illegible] 311.850 మండి 317.000 వరకు	20000	18500	[illegible]	రు. 104.50	18శాతం	2వ తరగతికన్న పెరుగుదిన నిపుణ కంట్రాక్టర్ మండి	
2.	[illegible] 316—860 మండి 322.000 వరకు	11000	7300	[illegible]	[illegible]	[illegible]	[illegible]	

సూపరింటెండింగ్ ఇంజనీర్,
(జి. ఎం. [illegible]), కర్నూలు—2.

డాక్టర్ కబుర్లు

లైంగిక సుఖరోగాలు-సామాజిక వ్యవస్థ-2

గతవారం పై అంశం మీద వ్రాసిన లైంగిక సుఖరోగాలు ప్రపంచంలో గుప్తంగా ఉన్న అంటు రోగాలలో ముఖ్యమైనవని తెలుసుకున్నాం.

మనదేశంలో ఈ రోగం విరివిగా ప్రబలి ఉన్నదనీ, కొన్ని ప్రాంతాలలో ప్రస్తుత అంచనాల ప్రకారం 10 నుంచి 30 శాతం వరకూ ఈ రోగం ప్రబలి ఉన్నదనీ, ఈ రోగం ఉన్నవారికి సహజంగా ఉండే సిగ్గు, భయాల వల్ల ఈ రోగం ఎంతవరకూ నిద్రలించి ఉన్నదనేది సరిగా తెలియటం లేదనీ, వ్యభిచారాన్ని వృత్తిగా చేపట్టిన వారు, చేటి యువతరం వారు విద్రోహ ప్రేమల వలన, కుటుంబ పరిస్థితుల వలన, చలన చిత్రాలు, పుస్తకాల ప్రభావం వలన ఈ రోగాలకి గురి అవుతున్నారని గత వారం వ్రాసిన వ్యాసంలో తెలియజేశాను.

ఈ రోగాలు మానసిక దౌర్బల్యంవలన నిర్వహి శరీర పతనానికి దారి తీస్తాయని కూడా గత వ్యాసంలో తెలుసుకొన్నాం.

సుఖరోగాల నివారణపట్ల ప్రజల, ప్రభుత్వపు బాధ్యత

వ్యభిచారాన్ని నిర్మూలించటానికి ప్రభుత్వం వారు గట్టి చర్యలను తీసుకోవలసి ఉంటుంది. వ్యభిచరించటం వృత్తిగా గల వారిని గుర్తించటం వారి ప్రథమ కర్తవ్యం. ఇట్టి వారిని చట్టాల ద్వారా శిక్షించటం వల్ల మాత్రం ప్రయోజనం ఉండదని నా అభిప్రాయం. వారికి ఇతరత్రా జీవనోపాధి కల్పించటం, వైద్య సహాయం అందజేయటం, మళ్ళీ వారిని ఈ వృత్తి చేపట్టకుండా చూసుకోవటం ప్రభుత్వం వారి ముఖ్య కర్తవ్యాలు.

కేవలం ప్రభుత్వం వారి వలననే పై కార్యక్రమాలు సఫలీకృత మవ్వాలనుకోవటం, అసలు అలా సాధ్యమనుకోవటం చాలా పొరపాటు. ఒకసారి ఈ వృత్తిని చేపట్టిన వారిని సమాజం ఎంత నీచంగా చూస్తుందో అందరికీ తెలిసిన విషయమే, సంఘ సేవకులు, వాలంటరీ సంస్థల వారి జీవనోపాధికి ఎంతో కృషి చేయవలసి వుంటుంది, వారున్నప్రదేశాల నుంచి సుదూర ప్రాంతాలలో వారికి జీవనోపాధి నిర్వరచటం శ్రేష్ఠమైన మార్గం.

చలనచిత్రాలు, పుస్తకాలు: లైంగిక ఉద్రేకాన్ని కలిగించేవిగా ఉండకూడదు. ఇలా చేయటానికి చలనచిత్ర పరిశ్రమల వారి, రచయితల సహకారాలు చాలా అవసరం అని చెప్పవలసి ఉన్నది.

పిల్లలు మానసిక దౌర్బల్యానికి గురి కాకుండా చూసుకోవటం తలిదండ్రుల బాధ్యత.

వయస్సు వచ్చిన వారికి పాఠశాలలోను, కాలేజీలలోను నైతిక విలువలను గురించి, ఈ రోగాలను గురించి తెలియజెప్పాలి. డాక్యుమెంటరీల ద్వారా, పుస్తకాల ద్వారా ప్రభుత్వం వారు ఈ రోగాలవల్ల ఏర్పడే నిరంతర శారీరలోపం గురించి ప్రజలకి తెలియచేయాలి.

రోగిలో లైంగిక సంబంధం ఉన్న నారందరినీ కనుక్కొని పరీక్షించి చికిత్స చేయటానికి తగిన మార్గాన్వేషణ చేయాలి. ప్రస్తుత సుఖరోగాల నిరోధక పద్ధతం అనుకొన్న మేరకు పనిచేయకపోవటం దృష్ట్యా తగిన మార్పులను ఆ పథక నిర్వహణలో చేయవలసి ఉంది.

ఈ రోగాలు రాకుండా చూసుకోవటం ఎలా?

వ్యభిచారమే వృత్తిగా గల వారితో లైంగిక సంబంధాలు పెట్టుకోకుండా ఉండటం, జననేంద్రియాలకు ఈ రోగాలు ప్రథమంగా సంక్రమిస్తాయి గనుక రోగాలు అంటకుండా నిరోధ్ వంటి తొడుగులను వాడటం, జననేంద్రియాలను శుభ్రపరచుకోవటం ద్వారా ఈ రోగాలు రాకుండా చూసుకోవచ్చును. ఈ రోగాల నిర్మూలన చాలా కష్టతరమైనా ఎవరి జాగ్రత్తలో వారుండటం మంచిదేగా! ప్రత్యేకంగా ఒక్కో సుఖరోగాన్ని గూర్చి వచ్చే వ్యాసాలలో తెలియజేస్తాను.

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

పరిశ్రమల అభివృద్ధికి ఎగిబిషన్ దోహదం

"కృష్ణా పారిశ్రామిక వ్యవసాయ ప్రదర్శనను ప్రతి సంవత్సరం కొన్ని వేలమంది చూస్తుంటారు గదా—కొత్త యంత్రాలూ, పరికరాలు వంటి వాటిని చూచినవుడు వారిలోని అభ్యుత్సాహక పారిశ్రామికులందరూ ఆకర్షింపబడుతూ కొంతమందయినా, ఏయే కొత్త పరిశ్రమలను తాము నెలకొల్పే అవకాశం ఉన్నదో ఆలోచిస్తారు. వారికి కావలసిన వివరాలను పరిశ్రమ శాఖ ఉద్యోగులు స్టేట్ బాంకు ఉద్యోగులూ చెబుతారు. కరపత్రాలు వంటి వాటిని పంచి పెడతారు. వ్యాపారస్తులకు మాత్రమే కాకుండా పారిశ్రామికాభివృద్ధికి కూడా ఈ ప్రదర్శన ఆ విధంగా దోహదపడుతున్నది అన్నారు కృష్ణా పారిశ్రామిక వ్యవసాయిక ప్రదర్శన సంఘం అధ్యక్షులు వి. ఆర్. ఇండస్ట్రీస్ యజమాని, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ కార్యదర్శి, మెకానికల్ ఇంజనీర్ శ్రీ వి.డి. ఎస్. ప్రకాశరావు, ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో.

ప్రదర్శన వల్ల యువకులకు కలిగే ప్రయోజనం గురించి అడుగగా వారి దృక్పథంలో కొంత మార్పు వస్తున్నది. అభ్యుత్సాహక పారిశ్రామికులకు స్టేట్ బాంకు ఆర్థిక సహాయం ఇస్తున్నది. శిక్షణ పొందిన యువకులందరూ ప్రయోజనకరంగా స్టేట్ బాంకు సహాయాన్ని తదితరులు ఉపయోగించుకొనలేక పోతున్నారనిపించుతున్నది అని ఆయన చెప్పారు.

కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేసేవారికి స్టేట్ బాంక్, తదితర బాంకులు యిచ్చే ఋణ సహాయ పథకం వల్ల బాగా పనిచేస్తున్న చిన్న పరిశ్రమలు కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నదని శ్రీ ప్రకాశరావు చెప్పారు.

ప్రొడక్టివిటీ కౌన్సిల్ అధ్వర్యాన పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్స్ ఇన్ పర్సనల్ మేనేజిమెంట్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ అండ్ లేబర్ వెల్ఫేర్ నిర్వహిస్తున్నదనీ, ఇంతవరకూ రెండు బ్యాచ్ల ఆభ్యర్థుల శిక్షణ పూర్తి అయిందనీ, మూడవ బ్యాచ్ శిక్షణ పొందుతున్నదనీ, ఆయన వివరించారు.

విజయవాడ ప్రాంతంలో పెద్ద పరిశ్రమ ఏర్పాటు గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కలసి పనిచేసే దృక్పథం మనవారిలో అంతగా కనిపించదు. అందువల్ల మనం చాలా నష్టపోతున్నాం. దీనికితోడు కార్మికుల సమస్య పెద్ద ప్రతిబంధకంగా ఉంటున్నది. అని ఆయన చెప్పారు.

ప్రతి బంధకాలు

ఈ ప్రాంతంలోని చిన్న పరిశ్రమలు అంత బాగా పనిచేయలేకపోవడానికి కారణాలు ఏమిటని అడుగగా ఆయన ఇలా చెప్పారు: (1) ఇక్కడ తయారయ్యే వస్తువులకు కావలిసిన ముడి సరుకులు సకాలంలో లభించడం లేదు. ప్రభుత్వం నుంచి తగినంత ప్రోత్సాహం లభించడంలేదు. మన రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన సరంజామాను మన రాష్ట్రములో తయారయ్యే వస్తువులనే కొనేటట్లు కోరకుండా కొనాలి. అన్య రాష్ట్రాల నుంచి కొనేటట్లు పిలిస్తే మన రాష్ట్రంలోని పరిశ్రమలు పోటీకి తట్టుకోజాలవు.

మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం సేల్ టాక్స్ సబ్సిడీ యివ్వాలి. విద్యుచ్ఛక్తి రేట్లు పూర్వంవలెనే ఉండాలి. ఏ కారణం చేతనయినా ఒక పరిశ్రమ ఒక వెల కరెంటు బిల్లు చెల్లించలేక పోతే కరెంట్లు సప్లయి నిలిపివేయటం లేదా జరిమానాలు వేయటం, వాంఛనీయంకాదు. బాంకులో యిచ్చే ఋణాలకు ప్రతి నెలా వడ్డీ కట్టి ఆ మొత్తాన్ని అసలుతో చేర్చే పద్ధతి ప్రోత్సాహకరమయినది కాదు. మూడు నెలల కొకసారి వడ్డీని అసలుతో చేర్చితే బాగుంటుంది.

పోతే చిన్న పరిశ్రమలకు కావలసిన ముడి వస్తువుల సప్లయి సమస్య ఉన్నది. ఏ పరిశ్రమకు ఏయే ముడి సరంజామా అవసరమయినదీ పరిశ్రమల శాఖ ద్వారా పరిశీలన జరిపించి, ప్రభుత్వమే వాటిని సేకరించి, అవసరాల మేరకు ఆయా పరిశ్రమలకు కంట్రోల్ ధరకు సరఫరా చేయాలి.

ఆ తర్వాత ఏ సంస్థ ఏయే వస్తువులను తయారు చేస్తున్నదీ పరిశ్రమల శాఖ ద్వారా ప్రభుత్వం వివరాలను సేకరించి, ఆయా వస్తువులను ప్రభుత్వం తన అధికారుల ద్వారా కొని, అవసరమయ్యే సంస్థలకూ, శాఖలకూ సప్లయి చేస్తే బాగుంటుంది. దీనిని తోడుగా చిన్న పరిశ్రమలకు వివిధ శాఖల నుంచీ, సంస్థలనుంచి కావలసిన ధనాన్ని త్వరగా చెల్లించే ఏర్పాటు ఎంతయినా అవసరం.

-వి. ఎస్. అవధాని.

బాలగాయక గౌరీబాపట్

అంతర్జాతీయ బాలల సంవత్సరం అన్నివోట్ల జరుగుతు ఒక బాల—గాయక కుమారి గౌరిబాపట్ పాడిన పాటలు 'ఇన్‌రేకా' వార్లు (ఇండియన్ రికార్డ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ) ధ్వని ముద్రిక ప్రకటితము చేసినది. ఈ ఇ. పి. రికార్డుల పేరు బొమ్మల పెళ్లి. నాల్గు పాటలు ఏడు సంవత్సరాల బాలిక కుమారి గౌరిబాపట్ మధుర కంఠముతో ధ్వనిముద్రిక వ్యాపారాయిక వ్యవహారాంత ప్రకాశితము గౌరవము లభించినదనూ, భారత దేశంలో ప్రథమ బాల గాయక గౌరి అని చెప్పవలసి వచ్చినది.

ప్రఖ్యాత మరాఠీ కవి శాంతారామ్ నాంధగావ్‌కర్ రచన చేయగ ప్రసిద్ధ సంగీతకారుడ్ శ్రీ డబ్లిన్ కారట్ (గౌరి చిన్నాన్న) సంగీత చమత్కార పటన చేశారు.

గౌరి సౌభాగ్యవతి మహేష్ అనంద్ బాపట్ కూతురు, వాసిక విద్యలో కాన్వెంట్‌లో మూడవ తరగతి చదువుచున్నది. తాతగారు పోలీసు ఇన్‌స్పెక్టరు వై. జి. బాపట్ ఇతను భారత్ గాయన్ సమాజం అధ్యక్షుడు. శ్రీయుడు శారికి శాస్త్రీయ సంగీత శిక్షణ ఇస్తున్నారు.

'ఇన్ రేకా' ముంబాయి ప్రముఖుడు శ్రీ ఆర్. బి. లేలే గౌరి ప్రథమ ధ్వని ముద్రిక గురించి ఎనలేని శ్రమ తీసుకున్నారు. అంతర్జాతీయ బాలల సంవత్సరములో బాల గాయకుడు ఒక సన్మానము లభించినది.

-మాస్టర్ రచ్చభూమేశ్వర్.

వార్తా కదంబం

శ్రీమతి ఇందిరాగాంధి 12 న పాంపీకిపోవు సందర్భములో బళ్ళారి గెస్ట్ హౌస్‌లో అగినప్పటి చిత్రం. ఎడమనుంచి బళ్ళారి యం. యల్. ఎ శ్రీ బొక్కర్‌నాయుడు, ఆంధ్రమంత్రి, పి. ఎ. శ్రీమతి ఇందిరాగాంధి, యం యల్ సి శ్రీమతి రాజరాజేశ్వరి అర్చనపాళ్లి, యం యల్ ఎ శ్రీ నారాయణదాస్

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సప్తాహం

కర్నూలు పట్టణంలోని శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి సప్తాహ మహోత్సవాలకు లాంచన ప్రాయంగా ప్రారంభోత్సవం జరిగింది.

ప్రముఖ వ్యాపారస్థుడు శ్రీ టి. శేషన్న ఇంటి దగ్గర నుండి "శ్రీ వీరబ్రహ్మేంద్రుల సప్తాహ అఖండజ్యోతి" పూర్వకుంభంతో ఊరేగింపుతో శ్రీ నగరేశ్వరస్వామి దేవాలయానికి భజనలతో తీసుకు వచ్చారు.

ఈ సందర్భంలో ప్రతిరోజు అనంతపురం వాస్తవ్యులు శ్రీ స్వామి కుమార్ భాగవతులు కాలక్షేపం ప్రవచనం చేయుట ప్రారంభించారు.

మంత్రి శ్రీ నరసప్ప ఆయన సతీమణితో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సప్తాహ మహోత్సవంలో పాల్గొన్న తరువాత సుందరకాండ పారాయణాన్ని లాంచన ప్రాయంగా ప్రారంభించారు.

మంత్రి నరసప్ప ఆలయానికి రాగానే ఆలయ ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ టి. శేషన్న, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ టి. తిరుమల నాయుడు, వ్యవసాయ మార్కెట్టు కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. జి. యిల్లయ్య, బి. తిక్కయ్య, బి. వెంకటస్వామి, బి. రుక్మాశీరావు, కె. కృష్ణ. వెంకట్రాములు, జి. వీరభద్రప్ప, బంకా తదితరులు స్వాగత మిచ్చారు.

కర్నూలులో కరాటేశిక్షణ

ఆత్మరక్షణ పద్ధతులలో కరాటే శిక్షణ ప్రసాదానికి నెహ్రూ యువక కేంద్రం కర్నూలు పట్టణంలో కరాటే శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నది. స్త్రీలకు, పురుషులకు శిక్షణ ఇస్తారు. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం కర్నూలు జిల్లా నెహ్రూ యువక కేంద్రానికి రు. 15 వేలు మంజూరు చేసినట్లు శ్రీ ఖలీలుల్లాఖాన్ తెల్పారు.

ఈ నెల 25 నుండి శిక్షణ ప్రారంభం అవుతుంది.

కర్నూలు జిల్లాలో ట్రాంబేరకం వేరుశనగ

కర్నూలుజిల్లాలో 'ట్రాంబేకం' పేరు గల వేరుశనగ మినికిట్ పథకాన్ని సగం హెక్టారు విస్తీర్ణంలో 18 ప్రదర్శన క్షేత్రాలలో ఈ ట్రాంబే రకానికి చెందిన మూడవ రకం అర్ధ హెక్టారులో మూడు ప్రదర్శన క్షేత్రాలలో 17 వ రకం చేశారని స్థానిక వ్యవసాయశాఖ నూనె గింజల విభాగం అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ పద్మనాభం విలేకరులకు తెలిపారు.

కర్నూలు జిల్లాలో నూనె విత్తనాల పంటను అభివృద్ధి చేసేందుకు ఖరీఫ్ పంట కాలంలో 520 ప్రదర్శన క్షేత్రాలలో వేరుశనగ 80. క్షేత్రాలలో ఆముదాలు, 10 క్షేత్రాలలో కుసుమల పంట చేశారు. ఖరీఫ్ పంట కాలంలో జిల్లాలో 1.6 లక్షల హెక్టార్లలో రబీలో 43,700 హెక్టార్లలో వేరుశనగ పంట చేశారు. ఈ రబీలో వేరుశనగ పంటకు ఆకు పురుగు తెగులును నివారించేందుకు మందులు కోసం సబ్సిడీ ఇస్తారని శ్రీ పద్మనాభం తెల్పారు.

బనగాన పల్లిలో దొణప్పకు సన్మానం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో అరుణ భారతి ద్వితీయ వార్షికోత్సవాల సందర్భంగా నాగార్జున విశ్వ విద్యాలయం తెలుగు ప్రొఫెసర్ ఆచార్య తూమాటి దొణప్పకు సన్మానం జరిగింది. సమావేశానికి అరుణ భారతి అధ్యక్షులు శ్రీ వై. రామమోహనరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. ముస్తఫా స్వాగతం చెప్పారు. బొపట్ల సబ్‌జడ్జి శ్రీ జె. ఏ. నరసింహం ముఖ్యఅతిథిగా వచ్చారు.

శ్రీ వై. రామమోహన్ రెడ్డి మరియు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నబాపట్ల సబ్‌జడ్జి శ్రీ జె. ఏ. నరసింహం ఆచార్య తూమాటి దొణప్ప సాహితీరంగంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. అనంతరం శ్రీ వై. రామమోహనరెడ్డి అరుణ భారతి పక్షాన ఆచార్య దొణప్పను, రు. 116 దుశ్శాలువ ఫలపుష్పతాంబూలాలతో సన్మానించారు.

ప్రొద్దుటూరు: నవ్య సాహితీ సమితి పక్షాన కార్యదర్శి శ్రీ వి. సి. దస్తగిరి కవి, ఆచార్య దొణప్పకు అభినందన పత్రం సమర్పించారు. కర్నూలు జిల్లా రచయితల సంఘం పక్షాన శ్రీరవీంద్రబాబు, విడుతూరుసాహితీ సదస్సు పక్షాన శ్రీ స్వామి రంగయ్య, శ్రీ వేంకటేశ్వరి విద్య విద్యాలయం రిటైర్డ్ స్కూల్ శ్రీ ఎస్. రామచంద్ర ఆచార్య దొణప్పను పుష్పమాలాలంకృతుల్ని చేశారు.

శ్రీ బి. సుబ్బారెడ్డి బి. ఏ., బి. ఎల్. వందన సమర్పణ చేశారు.

సంద్యాల ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

సంద్యాల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శాసనసభ్యుడు శ్రీ చోజ్జా వెంకటరెడ్డి అధ్యక్షతను జరిగింది. కమిషనరు, ప్రత్యేకాధికారి శ్రీ ఆర్. జె. పీటరు ముఖ్యఅతిథిగా వచ్చారు. శ్రీ భవనాపు శ్రీ రామమూర్తి ఈ సందర్భంగా అవధానం చేశారు. శ్రీ శ్రీరామమూర్తిని సన్మానించారు. న్యాయవాది శ్రీ ఐ. సర్వేశ్వరరెడ్డి విపయ విజ్ఞాన ప్రదర్శనాన్ని ప్రారంభించారు. బాలబాలురు, జాతీయ సేవాదళ సభ్యులు కవాతు ప్రదర్శనలు చేశారు. ఆటలలో గెలుపొందిన విద్యార్థినులకు శ్రీ వెంకట రెడ్డి బహుమతులు నొసగారు. సాయంత్రం జరిగిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహమ్మద్ హుస్సేన్ వార్షిక నివేదిక చదివారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీ, పరీక్షలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ వెంకట రెడ్డి బహుమతి ప్రదానం గావించారు. ఆనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక వినోద ప్రదర్శనలు జరిగాయి.

అరుణ భారతి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎమ్. ముస్తఫా సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ గులాబ్ దస్తగిరి ప్రార్థన చేశారు. అరుణ భారతి అధ్యక్షులు శ్రీ వై. రామమోహనరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. అరుణ భారతి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ప్రస్తుతం బొపట్ల సబ్‌జడ్జి శ్రీ జె. ఏ. నరసింహం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

రెండవ రోజు సమావేశంలో శ్రీ ఎస్. ఎమ్. ముస్తఫా స్వాగతం చెప్పారు. శ్రీ పి. గంగిరెడ్డి పరిషయ వాక్యాలు పలికారు. ప్రారంభంలో కుమారి టి. జి. గాయత్రి ప్రార్థన చేశారు.

స్థానిక జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ కె. టి. సున్నాన్ సభకు అధ్యక్షత వహించారు. కర్నూలు ఉస్మానియా కళాశాల రిటైర్డ్ తెలుగు లెక్చరర్ సుప్రసిద్ధ హిందీ తెలుగు కవి శ్రీ షేక్ దావూద్ సాహెబ్‌ను స్థానిక పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ టి. షాలీషాన్ సన్మానించారు. శ్రీ టి. నారాయణ రెడ్డి అరుణ భారతి సేవల్ని కవితలో ప్రశంసించారు. రంగస్థల నటుడు శ్రీ జి. శివనాగిరెడ్డిని, శ్రీ షేక్ గులామ్ దస్తగిరిని బాపట్ల సబ్‌జడ్జి శ్రీ జె. ఏ. నరసింహం సన్మానించారు. ఇరువురి నట జీవితాన్ని శ్రీ ఎస్. ఎమ్. ముస్తఫా వివరించారు. అనంతరం శ్రీ శివనాగిరెడ్డి దుర్యోధన ఏకపాత్రాభినయం చేశారు. సంగీత కళాకారులు శ్రీ రాఘవేంద్రరావు అండ్ పార్టీ వారిని, కర్నూలు చిన్నపనుకరన కళాకారుడు శ్రీ పి. జి. బాలసుబ్రహ్మణ్యంను శ్రీ జి. ఏ. శర్మ సన్మానించారు.

మద్రాసు సినీ అసోసియేట్ డైరక్టర్ శ్రీ గం. నాగరాజశర్మ అండ్ పార్టీవారిని డా. డి. జయభారతరెడ్డి సన్మానించారు. స్థానిక కళాశాల మరియు ఉన్నత పాఠశాలల్లో జరిగిన పట్టికు పరీక్షలలో అరుణ భారతి ఆధ్వర్యాన తాలూకా స్థాయిలో జరిగిన వక్తృత్వ న్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీమతి డా. బి. వి. రామసుబ్బమ్మ బహుమతి ప్రదానం చేశారు. శ్రీ ఎస్. ఎమ్. ముస్తఫా వందన సమర్పణతో నార్వికోత్సవాలు ముగిశాయి.

(స్వ. వి.)

(ఈ క్రింది 'నా నూ పూరి సమస్య పంపినవారందరికీ ఒకనెల రోజుల పాటు ఆంధ్రపత్రికి సంపుతాను. సౌకర్యాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు లిడిన్‌లలో ఏదో ఒకటి పంచగలమని. ఈ సమస్య పోస్టు కార్డుల సంఖ్యన మాత్రమే వ్రాసి పంపవలెను.)

ఉత్తర దద్దనాల

ఈ ఊరిలో ఆడవారికి మరుగుదొడ్డి సౌకర్యం లేదు.

కా సు నూ రు ప్రభు దాన సు, కె. యోహాను కుమారుడు, ఉత్తర దద్దనాల కూలూరు పోస్టు, వయా కొర్రపాడు, పొద్దుటూరు తాలూకా (కడప)

చెన్నూరు

ఇక్కడ 20,000 జనాభా ఉంటుంది. ప్రభుత్వ వైద్యసౌకర్యం లేదు.

పి. ప్రసాద్, తూర్పువీధి, చెన్నూరు, గూడూరు తాలూకా (నెల్లూరు)

ముజుగూడెం

మా ఊరిలో ఆడవారికి మరుగుదొడ్డి సౌకర్యం లేదు.

మందడపు కోటీశ్వరరావు, తండ్రి మందడపురంగయ్య, వయా గోకినేపల్లి (ఖమ్మం) 507158.

భారత్-హాలెండ్ సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 25 :

భారత్, హాలెండ్ సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి.

ఉభయ దేశాలకు సంబంధించిన ఆర్థిక వాణిజ్య, విజ్ఞాన సాంకేతిక సహకార సమస్యా సంఘం ఆరవ సమావేశానంతరం ఈ సంతకాలు జరిగాయి.

ఈ ఒప్పందం ప్రకారం ఉభయ దేశాల వాణిజ్య, పరిశ్రమల మండలుల మధ్య సంబంధాలను యితోధికంగా ప్రోత్సహించేందుకు ఉభయ దేశాలు అంగీకరించాయి.

భారత్ తనకు యూరియా, సల్ఫర్‌కాపర్ నిక్కి సల్ఫాటులను, హాలెండ్ భారత్‌కు తన ఇంజనీరింగ్ సరుకుల ఎగుమతులను పెంచాలని ఆవసరం వుందని తెలియజేసింది.

గంటల పంచాంగం

1979 మార్చి 26 సోమవారం
శ్రీ కాళయుక్తి నామ సం. సౌమ్య బహుళ త్రయోదశి ప. 2—36 శతభిషం సా. 6—34, వర్జ్యం రా. 12—21 ల 1—48 కు.

1979 మార్చి 27 మంగళవారం
బహుళ చతుర్దశి ప 11—28 పూ. భా. సా. 4—14, వర్జ్యం రా. 12—58ల 2—25 కు.

చిన్నపలం

26-3-79 సోమవారం
శకం 1901 చైత్ర మాసం 5

మేషం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

వృషభం:— ప్రయోజనం గల పరియాలు యేర్పడతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

మిథునం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కర్కాటకం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు.

సింహం:— రావలసిన డబ్బు అందుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు ఫలించగలవు.

కన్య:— సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది.

తుల:—వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సంతానాని సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది

ధనుస్సు:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

మకరం:— మీఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందగలదు.

కుంభం:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

మీనం:— వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. శ్రమ కలుగుతుంది ధైర్య కార్యాలు వెరవేరతాయి.

-మహేష్

జంటనగరాలలో దోమల నిర్మూలనకు అనేక చర్యలు

హైదరాబాదు, మార్చి 25 :

జంట నగరాలలోను, రాష్ట్రంలోని ఇతర మునిసిపాలిటీలలోను దోమల బాధ గురించి శాసన మండలిలో శ్రీయుతులు కె. రోశయ్య, డి. సూర్యప్రకాశరెడ్డి ఇచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా పురపరిపాలనా శాఖ మంత్రి శ్రీ వడ్డె నాగేశ్వరరావు ఇలా చెప్పారు.

"1972 మార్చి నుండి జంటనగరాలలో పట్టిన మలేరియా నిర్మూలన పథకం అమలు చేయబడుతున్నది. ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేయటానికి ఒక సమన్వయ సంఘం ఏర్పాటు చేయబడింది.

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ గ్రుడ్డు దశలోనే దోమలను నివారించటానికి బయోలాజికల్ నివారణ చర్యలు దోమలు పెరిగే చీకటి ప్రదేశాలలో సాంకేతిక పరమైన పద్ధతిలో చర్యలు తీసుకొంటున్నది. జంటనగరాలలోని మురికి వాడలలో మలేరియా వ్యాధిని నివారించేందుకు 70 జ్వర చికిత్స డిపోలు ప్రారంభించారు."

"సాధారణంగా గత ఏడాదితో పోల్చి చూస్తే దోమల వ్యాప్తి నివారణ కార్యక్రమం చాలా తృప్తికరంగా ఉంది. రాజ భవన్‌కు ఎదురుగా ఉన్న మదర్ సాహెబ్‌వద్దా లోని హుసేన్ సాగర్ ప్రాంతంలోను, సికింద్రాబాదు, సోమాజిగూడాలోని చోసాహెబ్, ముత్తాలోలోను, బేగంపేటలోను నీటి మొక్కలవలన దోమల బెడద ఎక్కువ అవుతున్నట్లు ఈ ఏడాది జనవరిలో కనుగొన్నారు. ఆ ప్రదేశాలలో దోమల అదుపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దోమల నిర్మూలనకు ఇంటింటా మందు చల్లుతున్నారు".

"దోమల నివారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ పంపిన "టిఫా" యంత్రాలను ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ యంత్రాలను ఢిల్లీలో శిక్షణ పొందిపచ్చిన మలేరియా నిర్మూలన అధికారులు ఉపయోగిస్తారు. వేలాది హోవర్ హెడ్ టాంకులకు మూతలు లేనందువలన దోమలు పెరుగుతున్నాయి. అందుచేత ఇంటి యజమానులే టాంకులకు మూతలు ఏర్పాటు చేసి, వారే సుదీర్ఘ పరచేందుకు వీలుగా ఎం.సి. హెచ్. సూచించిన ఈ సలహాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది."

"నగరం లోపలఉన్న పలువురి దొడ్లను నగరం వెలుపలికి మార్చే విషయంలో 'హుడా' ఒక ప్రాథమిక ప్రాజెక్టు నివేదికను తయారు చేసింది. ఆ నివేదికప్రకారం ఎం. సి. హెచ్. ఆంధ్రప్రదేశ్ పౌరపరిశ్రమాభివృద్ధి సంస్థ తను తమ రిమార్కులను తెలియ జేయవలసి ఉంది."

అరణ్య కాండ

యామిజాల పద్మనాభస్వామి

11 వ సర్గ

అత్ర దేవా సృగంధర్వాః
సిద్ధాశ్చ పరమర్షయః
అగస్త్యం నియతాహారం
సతతం పర్యుపాసతే 89

దేవతలు, గంధర్వులు, సిద్ధులు, పరమ ఋషులు వచ్చి ఈ మహాత్ముణ్ని సేవిస్తూ ఉంటారు.

ఆహార విషయమై నియమము కలవాడూ నియతాహారుడు. అగస్త్యుడు నిర్మితాహార నియమం కలవాడు.)

నాత్రతేవేత్ పృషాదీ
క్రూరోవాయదివా శటః
పృశంసః కామప్రత్తో వా
మునిరేష తథా విధః 90

అగస్త్యుని పేరు వినిపించేంత మేర ఈ వన భూమిలో అసత్యవాది, క్రూరుడు మూర్కుడు, హింసాకరుడు (వివేకబుద్ధి కామకుడు ఉండరు. ఆయన అలాటి వాడు.

అత్రతేనాశ్చ యక్షాశ్చ
నాగాశ్చ పతగైః సహ
వసంతి నియతాహారాః
ధర్మ మూరాధయన్నః 91

దేవతలు, యక్షులు, నాగులూ గరుడ జాతులు కలిసి ఆహారనియమనువలం బించి ధర్మమును పాటిస్తూ యీ ఆశ్రమ ప్రదేశములో నివసిస్తూ ఉంటారు.

(సశేషం)

లేఖలు

గోదావరి నీరు

ఆర్యా, వచ్చేస్తుంది వచ్చింది అని చెప్పి విశాఖ పట్టణం స్టీలు ప్లాంటుకు పునాది రాయి ఏడు సంవత్సరాల క్రింద శ్రీమతి ఇందిరాగాంధి గారు వేశారు. ప్రభుత్వాలు మారాయి. రాయివేసిన చోటే యున్నది. మరో చరిత్ర ఏనీ మనలో కమిట్‌

సరోజినీ నాయుడు ఉత్సవాల కార్యవర్గంలో ఇందిర, వి. వి. గిరి

న్యూఢిల్లీ, మార్చి 25: ఈ ప్రధాని, రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్ రాం శ్రీమతి సరోజినీ నాయుడు శతజయంతి ఉత్సవాలను నిర్వహించే కార్యవర్గంలో మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని, కాంగ్రెస్ (ఇ) అధ్యక్షురాలు, మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని నియమించారు.

ఉత్సవాల సంఘాధ్యక్షునిగా హోంమంత్రి అయిన ఫారూక్ నియమించారు.

కొంతకాలం క్రితం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉత్సవాల సంఘం పోషకునిగా ఉండటానికి వప్పుకున్నారు. కానీ ఆయన ఆరోగ్యం గా ఉండటం వల్ల ఆయనిమామీద లేరు.

త్రివేణి అధ్యక్షతలో జరిగిన ఉస్మానియా అస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ నారాయణ్ శ్రీ సరోజినీ నాయుడు శత జయంతి ఉత్సవాలు జయప్రదం కావాలని కోరుకుంటూ తమ శుభాకాంక్షలు పంపించారు.

సి. పి. ఎం. పార్వర్డుబ్లాకు బుద్ధతుదారులమధ్యఘర్షణ: 109 మంది అరెస్టు

మిడ్నాపూర్, మార్చి 25: పశ్చిమ బెంగాల్ పశ్చిమమిడ్నాపూర్ జిల్లాలోని శాలికోట గ్రామంలో సి. పి. ఐ. (ఎం) పార్వర్డుబ్లాకుకు చెందిన మద్దతుదారులమధ్య జరిగిన సాయుధదాడుల సందర్భంగా 109 మందిని అరెస్టుచేశారు. ఈదుదుపక్షాలకు చెందిన వందలాది మద్దతుదారులు గాయపడ్డారని, వారి ఇళ్ళు ధ్వంసం చేయబడినయని ఒక అధికారి చెప్పారు.

ఆత్మ విశ్వాసంపై పెర్సా ఎండజ్ నమ్మకం

న్యూఢిల్లీ, మార్చి 25: "30 ఏళ్ళ నుండి మిమల్నందరిని ఎదుర్కొంటున్నాను. అయినా మీరు ఆత్మవిశ్వాసం కోల్పోలేదు" అన్నారు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఇల్వాండేస్. ప్రభుత్వరంగంలోని పెద్ద పెద్ద ఉద్యోగులు మిమల్నందరిని ఎదుర్కోవలసి వస్తుందని, అందుకై వారు ఆత్మవిశ్వాసం కోల్పోవలసిన అవసరం లేదని, ప్రజలను, దేశాన్ని, మనసులో పెట్టుకుని పని చేయవలసిన కాలం ఎదురైన్న మిమల్నందరు చేసినా నట్టయితే కోరవలసిన అవసరం లేదని ఆయన యిక్కడ జరిగిన ప్రభుత్వరంగంలోని ఉద్యోగులను ఉద్దేశించి తెలిపారు. పై విధంగా పలువురు ఇచ్చారు.

మంత్రివర్గంలో చేరే వార్త నిజం కాదు: రాజమల్లు

హైదరాబాదు, మార్చి 25

కాంగ్రెస్ (ఇ) పత్యర్థి వర్గం నాయకుడు శ్రీ కె. రాజమల్లు తాను మంత్రివర్గంలో చేరుతున్నట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను ఖండించారు.

ఈ వార్త నిరాధారమైనదనంటూ ఆయన ప్రకటనచేశారు. ప్రకటనలో ఒకేవాక్యంఉన్నది. మంత్రి తెలిపారు.

టాంక్ బండ్ హోటలులో జరిగిన ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్లు, పారిశ్రామిక శిక్షణాసంస్థ ప్రిన్సిపాల్ల సదస్సుకు కార్మికమంత్రి శ్రీ జి. వెంకటస్వామి ప్రారంభోత్సవం చేశారు.

ఆటోలనుబహిష్కరించాలని విద్యార్థినాయకుల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 25: ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన ఆటో చార్జీలను తిరస్కరిస్తూ, ఆటోలను బహిష్కరించవలసిందిగా యువజన, విద్యార్థి నాయకులు అనేకమంది పిలుపు నిచ్చారు.

కి. మీ. 60 పైసలు డిమాండుచేస్తూ ఆటోడ్రైవర్లు సమ్మెకూసమాగిస్తున్నవైఖరిని వారు తీవ్రంగా నిరసించారు. కి. మీ. చార్జీలను ప్రభుత్వం 50 పైసలనుండి 55 పైసల వరకు పెంచినప్పుడు ఈ నిర్ణయం ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్షంగా చేసిందని ఒకవర్గం విమర్శించింది, ఇప్పుడు 60 పైసలువరకు పెంచమని ఆటోడ్రైవర్లు ప్రభుత్వాన్ని డిమాండు చెయ్యడం ప్రజలు విసిగిపోయారని, ఈ డ్రైవర్లు ఎత్తుపై మంత్రులు, బడ్జెటు లెక్క ఉద్యమాలు ఇక ఎంతమాత్రం సహించబోమని విద్యార్థినాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం ఎక్కువ బస్సులు నడపలేక పోవడంవల్ల ఈ ఆటో కనిపెట్టి ఆటోరిక్షాలు లేక ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారనిపిస్తున్నారు.

ఈ ఆటో డ్రైవర్లు నిరంతరంగా ప్రజలను వేధించుకుతింటున్నారని, దీనికి విరుగుడుగా ప్రజలు కొత్తపద్ధతులు తిరస్కరిస్తూ ఆటోలను బహిష్కరించాలని పిలుపు నిచ్చారు.

ఈ ఆటోడ్రైవర్లకు బుద్ధి చెప్పటానికి ప్రజలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం ఆటోడ్రైవర్లు ఇచ్చిన ఉద్యమాలకు, బెదరింపులకు లొంగవద్దని వారు కోరారు.

ప్రకటన చేసినవారిలో ఈ క్రింది వారున్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్(ఇ) నాయకుడు శ్రీ వి. హనుమంతరావు, సర్వశ్రీ పి. వి. అశోక్ కుమార్, ఎం. ఎ. కరీం, గౌరీశంకర్, టి. కృష్ణ, పి. నరేందర్ రావు, యువజన నాయకులు సర్వశ్రీ భగవాన్‌దాస్, దేవేందర్ రెడ్డి, అంజిత్ కుమార్, అశోక్‌కుమార్, పి. ఆర్. రేనాండ, శ్రీకృష్ణ, శ్రీ. గోపాలకృష్ణ, బిమసింగ్.

ఢిల్లీ-హైదరాబాద్ బెంగుళూరు మధ్య డైలీ ఎయిర్ బస్ సర్వీస్

న్యూఢిల్లీ, మార్చి 25: ఢిల్లీ—హైదరాబాదు—బెంగుళూరుమధ్య ప్రతిరోజూ ఒక ఎయిర్ బస్ సర్వీసును ఢిల్లీ—బెంగుళూరు మధ్య నేరుగా వారానికి 17 రోజులలో విమానాలను ఏప్రిల్ 15నుండి ఇండియన్ ఎయిర్ లైన్సు ప్రవేశపెట్టబోతున్నది.

దేశవిదేశాల ప్రారంభం కానుంటుంది. ఢిల్లీ—హాట్మాండు మధ్య నడిపే రోజుకు సర్వీసులను వారానికి 7 నుంచి 4కు తగ్గించటానికి, అత్యధికం తీసుకొచ్చిన గల్ఫ్ దేశాలకు వారానికి 4 రోజుల నడిపేందుకు విమానాలను నిలిపి వేయాలనుకుంటున్నట్లు ఎయిర్ లైన్స్ (ఢిల్లీ) రీజినల్ డైరెక్టర్ కాప్టన్ టి. ఎస్. థిల్లార్ చెప్పారు.

టూరిస్టుల రద్దీ అధికంగా ఉండటం వలన శ్రీనగర్ నుంచి లేకు వారానికి రెండు విమానాలను నడుపుతారు. ప్రస్తుతం ఒక విమానమే నడుస్తున్నది. మారిషస్—కొలంబో మధ్య నడిపే బోయింగ్ విమానాలనుఖ్యను వారానికి 6నుంచి 7కు పెంచ దలచినట్లు అయన చెప్పారు.

ఇజ్రాయిల్ ఈజిప్టుశాంతిసంధి: సిరియా-రష్యాల ఖండన

మాస్కో, మార్చి 25: ఇజ్రాయిల్—ఈజిప్టు శాంతి ఒప్పందాన్ని సిరియా—రష్యాలు స్పష్టంగా ఖండించినట్లు మాస్కోనుంచి టాస్ న్యూస్ ఏజన్సీ తెలిపింది.

రష్యా విదేశాంగమంత్రి శ్రీ అంద్రి గ్రోమికో అకస్మాత్తుగా సిరియా రాజధానికి వచ్చారు. అధ్యక్షుడు హఫెజ్‌అజాద్‌తో జరిపిన చర్చలతో ఒప్పందాన్ని ఖండించారని తెలిపింది.

అరబ్‌దేశాలన్నీ సామ్రాజ్యవాదం తాబేదారులను, లొంగుబాటు పథకాలను విడించే ప్రయత్నాన్ని రష్యా వ్యతిరేకించినట్లు శ్రీ గ్రోమికో అధ్యక్షుడు అజాదుకు చెప్పారు. ఇజ్రాయిల్—ఈజిప్టు మధ్య తలపెట్టిన ప్రత్యేక ఒప్పందాన్ని సూటిగా ఖండిస్తున్నట్లు శ్రీ గ్రోమికో, అధ్యక్షుడు అజాద్ చెప్పినట్లు టాస్ పేర్కొంది. ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించే అరబ్ దేశాల మొక్క మాస్కో నిలబడగలదని రష్యా విదేశాంగ మంత్రి ప్రకటించారు.

నడవనాహు, విశ్వాసపూరితమైన వాతావరణంలో ఎరిరుపురా విస్తృత చర్చలు జరిపినట్లు మధ్యప్రాచ్యంలో శాశ్వతశాంతిని కనుగొనటంలో ఐక్యతాఉద్దేశ్యం ఉన్నట్లు టాస్ తెలిపింది.

బాంబులతో దాడి

(స్వకీయ విలేఖరి)

సిద్దిపేట, మార్చి 25: ఇటీవల ఇక్కడకు 16 కిలోమీటర్లదూరాన గల ఐలాపూర్ గ్రామంలోని సంపన్న వ్యాపారస్థుడు శ్రీ సిరిపురం గౌరయ్య ఇంటిపై బాంబులు, తూటాలతో ఆరుగురు వ్యక్తులు దాడిచేశారు. ఈ మిటాను పట్టపగలే గా ఉదయం పిస్తోలెట్టుగా 18—25 ఏళ్ళ మధ్య వయస్కులవారు.

నిరాయుధులు చేస్తూ వారు గ్రామంలోనికి ప్రవేశించి, మహిళలపై దాడిచేసి 15 తులాల బంగారం ఆభరణాలను దోచుకున్నారు. ఈ సంఘటనలో స్త్రీలకు కొద్దిపాటి—గాయాలు తగిలాయి. దాదాపు 60 ఏళ్ళ వయస్సుగల శ్రీమతి అన్నమ్మకు ఎడమచెవిలో కొంతభాగం తెగిపోయింది.

మొదట సాయుధులైన ఈ ముగ్గురు నాలుగు చేతిబాంబులను (పేల్చి), ప్రజలను భీతావహులు చేశారు. డి. ఎస్. పి. శ్రీ ఎం. ప్రతాపరెడ్డి, సి. ఐ. శ్రీ సూర్యారావు పట్టణ ఎస్. ఐ. శ్రీరఘుపతిరెడ్డి, గ్రామీణ ఎస్. ఐ. శ్రీ గంగామోహన్ ప్రమాద స్థలానికి వెళ్ళారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

విషపూరితమైన ఆహారం తిన్న 50 మంది అస్వస్థత

బెంగుళూరు మార్చి 25: విషపూరితమైన ఆహారంతిన్న 50 మందిని చికిత్సకొరకు స్థానిక విక్టోరియా ఆస్పత్రిలో చేర్చినట్లు పోలీసు కమిషనరు శ్రీ డి. ఆర్. కార్తికేయన్ ఇక్కడ చెప్పారు. వీరిలో 22 మంది పిల్లలు. 9 మంది మహిళలు కూడా వున్నారని ఆయన చెప్పారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— కోహినూర్— సంగం, కృష్ణ, మీరా, శేషమహల్, ఆలంబార్ శ్రీదేవి. కమలమ్మ కమతం— దీపక్, అజంతి. వియ్యాలవారి కయ్యాలు— జనతా, చిత్రాంజలి. మహాకవి పంచతంత్రం—సుదర్శన్ 35, అంజలి. రాజకోటలం— సుధాని, లక్ష్మీ పూజా— సెంట్రల్, సాగర్. అడవిరాముడు— సరదా జ. కుటుంబాయుడు— జగత్. సుడిగుండం పువ్వులు ఆడపిల్లలు— శారద. డ్రైవర్ రాముడు— దీప్తి. కటకటాల రుద్రయ్య— రాయ్ థియేటర్. కలియుగ మహాభారతం— వెంకటేశ్. పవిత్రమైన పాండవులు— బాలజ. ఎంకి నాయుడుబావ— అప్సర. అడవిరాముడు — జాతి. రాజేశ్వర్. తాయారమ్మ బంగారయ్య — విజయలక్ష్మి.

హిందీ— దాదా— రాయల్ 35, అల్కా, రామ్, శోభన, నటరాజ్. నాలాయక్— రాయల్ 70, మినర్వా. జుర్ అక్బర్ అలాగే— అత. లోఫర్ కుంతి అప్పర్ మహల్— స్వీట్ హైవ్, లత. బ్లడ్ సరక్— జవ్ లంగ్, ప్రకాశ్. వారస్— కల్పన కాలియాగి — రాయల్ మంకద్దర్ కా సికందర్ — దిల్‌షాది మధ్య, మంగ. ధూమ్— కాశీకలాయా. ఏ పేరా ఏక్ పేరా— శ్రీకాంత్. ఆంధిగి— రహత్ మహల్. పేర్ కో కిరాన్ మే — సత్య. మంగళ్ — విజయ్ అప్సర్— జయశ్రీ. అనర్ కలి— సెంట్రల్. లుటేరా— అశోక్.

ఇంగ్లీషు:— ట్రబుల్ ఇన్ ఇస్టాన్‌బుల్ — ప్రసాదాలు. ఓ బిగ్ బస్— స్టార్. టక్ ఎవ్రీథింగ్— అంగీ. ది స్ట్రీట్ ఫైటర్ — రిత్రీ. ఉడ్ బీ కింగ్ డాల్ఫిన్— శ్రీ నాథ 35. ఎంగర్ ఇ ట్రాగన్— టవేలా. క్రైమ్ బస్టర్ — కైరింగ్. తుత్— లైట్ హౌస్.

సమాజాన్ని ప్రతిబింబించే నాటకాలు: నరసప్ప సూచన

ఆంధ్రప్రతినిధి (హనుమకొండ)

హైదరాబాదు, మార్చి 25

నేటి సమాజాన్ని ప్రతిబింబించే నాటకాలు రాయవలసిన అవసరత ఎంతైనా ఉన్నదని ఆంధ్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ కె. నరసప్ప తెలియజేశారు.

అఖిలభారత రంగస్థల కళాకారుల సమ్మేళనానికి ఆదివారం గాంధీభవన్‌లో అధ్యక్షత వహిస్తూ శ్రీ నరసప్ప స్వాతంత్ర్య ఉద్యమంలో నాటక రంగం ప్రముఖపాత్ర వహించిందని, తెలుగుదేశంలో నాటకరంగం అనుకున్నంత అభివృద్ధిని సాధించకపోవడానికి కారణం కళాకారులపైన, ప్రేక్షకులపైన చలనచిత్రాల ప్రభావమన్నారు.

నాటక ప్రధానవస్తువులను మార్చినంతనే, సంఘాన్ని సంస్కరించే నాటకాలు వస్తే ప్రేక్షకులు తప్పకుండా వాటిని ఆదరిస్తారని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య గిల్డ్ ఆఫ్ ఇండియన్ థియేటర్ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరిగే తమ్మ ఆనానికి జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కొండయ్య తమ ప్రసంగంలో, రంగస్థల కళాకారులను గతంలో రాజులు, జమీందారులు పోషించేవారని, ఇప్పుడు వారికి ఆర్థిక కనిష్ఠుడు: చేకూర్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. అలా సహకరించనియెడల నాటకరంగం అంతరించిపోతుందని ఆయన పేర్కొన్నారు.

సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంలో నాటకరంగం కీలకపాత్ర వహించగలదని ఆయన పేర్కొన్నారు.

శ్రీయుతులు కె. వి. గోపాలస్వామి, ఎ. రంగాచార్య ఎ. ఆర్. కృష్ణ, సి. నారాయణరెడ్డి, ప్రభృతులుకూడా ప్రసంగించారు.

ఇండియన్ థియేటర్ ఆర్టిస్ట్స్‌గిల్డ్ అధ్యక్షులు శ్రీ కొంగర జగ్గయ్య సమాచారశాఖ డైరెక్టర్ శ్రీమతి ఎ. మంజాట్టి వేదికపై ఆసీనులయ్యారు.

గిల్డ్ ప్రధానకార్యదర్శి శ్రీ డి. కె. రావు అతిథులకు స్వాగతం చెప్పారు. వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ పన్. సుందరరావు వందన సమర్పణ చేశారు.

కావో చాంగ్ సమీపాన సామూహిక సమాధులు

కావోచాంగ్, మార్చి 25: మార్చి 15 వరకూ చైనా దళాల ఆక్రమణలో వున్న వియత్నామీ రాష్ట్రీయ రాజధాని కావోచాంగ్‌కు అరు కిలకమీటర్ల దూరంలోగల డక్‌చింపో అనే గ్రామం వద్ద రెండు పెద్దపెద్ద గోతులు కనుగొనబడ్డాయి. నిజానికివి గోతులు కావు. పెద్ద పెద్ద గుంటలు. చైనా సేనలు తమ తుపాకులకు ఆహుతి అయిన వియత్నామీలను ఈ గుంటలలో పడవేసి పైన కొద్దిగా గడ్డి కప్పి వెళ్ళిపోయారు. ఒక్క గుంటలో 38 శవాలు కనిపించాయి. ఇందులో 19 మహిళా కార్మికులవి. 18 శవాలు బాలబాలికలవి. ఒకటి మగ కార్మికుని శవం.

ఈ శవాలన్నింటినీ గోతిలో ఒకదానిపైన ఒకటి పడవేశారు. ఈ శవాల గుట్టపై ఇద్దరు పసి పాపల శవాలను పడవేసి గడ్డితో కప్పారు.

ఈ గోతికి సమీపాన ఒక వెలరొజుల క్రితం వున్న డకుచింప్ గ్రామం యిప్పుడు నామరూపాలు లేకుండాపోయింది.

ఈ గోతికి చేరువలోనే గల చెట్టుకు ముగ్గురు స్త్రీలు కట్టివేయబడి వుండటం కనిపించింది. ఇవి శవాలే. ఈ స్త్రీలను నిప్రత్రులు చేసి చెట్టుకు కట్టి తూటా చేశారు.

ఇక్కడికి చేరువలోనే పారుతున్న ఒక నదీ తీరంలో ఒరదలో, ఇసుకలో సగం మేరకు కప్పి వేయబడి వున్న మరికొన్ని శవాలు బయటపడ్డాయి. ఈ జలసమాధిలో ఎన్ని శవాలు వున్నదీ ఖచ్చితంగా లెక్క తేలలేదు.

ఈ ప్రాంతం వారంతా ఈ నదిని నుండే రక్షిత తెప్పుకుంటారట. నదీ జలాలను కలుషితం చేయటం ద్వారా అంటువ్యాధులు వ్యాపింప చేయటానికే చైనీయులు ఈ పని చేశారని హనోయ్ సెంట్రల్ శానిటరీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డా. కిమ్ అన్నారు.

నిజామాబాదు బస్సు ప్రయాణికుల యిక్కట్లు

(స్వకీయ విలేఖరి)

నిజామాబాదు, మార్చి 25: యిక్కడ బస్సు ప్రయాణికుల యిక్కట్లు మరీ విపరీతం అయిపోయినట్లు ఈ మధ్యన.

చాలాకాలం క్రితం నిజామాబాదు డిపోలోని రాష్ట్ర రోడ్డురవాణా బస్సులు విజ్ఞప్తి డిపోకి దాదాపు పది వరకూ యిచ్చేయడంతో మొదలయిన సమస్య అసలు యిలా పరిష్కారమే అవలేదు.

యిది యిలా వుండగా ఈ మధ్య చాలా ఆర్టీసీ బస్సులు చాలా చిన్న స్టాపులదగ్గిర నిలవడమే లేదు. అందుకే మొన్న ఒక స్టాపులో దిగిపోయిన ప్రయాణికులు రోడ్డుకు ఒక ఎడ్డం బండి అడ్డంగా నిలిపి బస్సునాపి ఎక్కాల్సిన గతి పట్టింది.

ఈ విషయం ఏంటో కనుక్కుంటే బసలు డిపోలో 50—60—40 మోటర్లైన సర్వీసులు చిల్లర టిక్కెట్లన్నీ అయిపోయినాయట. డిపోవాళ్ళు కండక్టర్లను ఏదో విధంగా ఒప్పించి నడపమని అంటున్నారట. మరి ప్రయాణికులగతి ఏమో వివరించడానికి వీల్లేకుండా వుంది.

ప్రసాద్ నగర్‌లో పటాల సమస్య

నిజామాబాదు, మార్చి 25: ఈ మధ్య ఇక్కడ గోల్‌హనుమాన్ వాడలో నవరాత్ర ప్రజా సంఘాల సంయుక్త నిర్వహణలో "పాసిస్టు వ్యతిరేక సభ" జరపబడింది. ఈ సభకి శ్రీ పి. వి. రాజగంగేష్ అధ్యక్షత వహించారు.

సభలో శ్రీయుతులు సి. హెచ్. మధుసూదన్ రావు, సుదర్శన్, గంగాధర్ తదితరులు మాట్లాడారు.

స్థానిక ప్రసాద్ నగర్‌లో భూమిలేని వాళ్ళు ఆక్రమించుకున్న ఇళ్లస్థలాలకు సర్టిఫికేట్లు, కల్లోలిత ప్రాంతాల ప్రకటన ఎత్తివేయాలని, ఎల్లమ్మతోపాలెం—నందితా పురంలలోని పోలీసు కాల్పుల మీద విచారణ జరిపించాలని తీర్మానించారు.

కాకతీయ విశ్వ విద్యాలయం పరీక్షలకు గడువుతేదీలు

వరంగల్లు, మార్చి 25

కాకతీయ విశ్వ విద్యాలయం బి. ఏ, బి. ఎస్. సి. బికాం, పార్టు—1 పరీక్షలు పాత నిబంధనల ప్రకారం మేనెలలో జరుగుతాయి. ఈ నిబంధనలలో నడిపే పరీక్షలకి ఇదే ఆఖరుసారి. పరీక్ష ఫీజు కట్టేందుకు ఏప్రిల్ 25 తేదీన అపరాధ సంకలనంతో 9వ తేదీవరకు గడువు ప్రకటించారు.

రు. 18 కోట్ల చేనేత వస్త్రాల నిలా...

హుస్నాబాదు, మార్చి 25: రాష్ట్రంలో రు. 18 కోట్ల విలువ చేసే చేనేత వస్త్రాల నిల్వలు పేరుకుపోయి వృధాగా వున్నాయని తెలిసింది. 'పనికి వస్త్రం' కార్యక్రమాన్ని చేపట్టాలని, అప్కో యోచించి నట్లయితే ఈ వస్త్రాల నిల్వలను తొలగించవచ్చు. ప్రభుత్వం ఒకవేళ ఈ పథకాన్ని ఆమోదిస్తే చేనేత వస్త్రాల నిల్వలన్నింటినీ ఏవిధమైన కాలపరిమితి లేకుండానే పంపిణీ చేయవచ్చు. (స్వ.వి.)

ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన వ్యవసాయాభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 26: వ్యవసాయోత్పత్తిలో సాధించిన అభివృద్ధి ఆర్థిక వ్యవస్థను బాగా పటిష్టంచేసిందని, ఆహార రంగంలో లోటు తీరిపోవడమే గాక దేశం తృణధాన్యాలను అగుమతి చేయడం కూడా ప్రారంభించినట్లు కేంద్ర వ్యవసాయం, చేపల పెంపకం మంత్రిత్వశాఖ 1978—79 సంవత్సరపు వార్షిక నివేదికలో తెల్పబడింది.

దేశం అంతటా ఆహారధాన్యాల ఉత్పత్తి పుంజుకుతున్నాయి. ఆహారధాన్యాల రంగంపడ్డాయి. ఆహార ధాన్యాల రవాణాకు మండలాల మధ్య ఉన్న నిర్బంధాలు తొలగించడ్డాయి. ప్రభుత్వ ఏజన్సీల ద్వారా 170 లక్షల టన్నుల పైచిలుకు తృణధాన్యాల సేకరణ ఉన్నాయి.

పట్టణాలపైన దేశవింగ ఇప్పుడు కనకట్టా— అజన్‌సోల్ పారిశ్రామిక ప్రాంతంలో మాత్రమే ఉన్నది. కొరత ఎక్కువగా ఉండే కేరళ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో కేటాయింపు ఇప్పుడు తగ్గించబడ్డాయి. 1978—79 లో గోధుమ, ధాన్యం దేశీయ యుత్పత్తి పెరుగుదల ప్రతిబింబిస్తూ జరిగింది.

పత్తిరంగపై కంట్రోలు రద్దు చేయడిన తర్వాత పత్తిరాట్టం 30 శాతం పెరిగినప్పటికీ దేశంలో పత్తిరంగిలి పోయినవి ఉన్నది. పత్తి ఉత్పత్తి పెరుగడంలో జవుళి మిల్లులు ప్రతి నెల్లో పెరుగుతుంది.

పప్పులు, నూనె విత్తులు నిదయాపేక్షే ఎస్తే ఆశపడినంత ఉత్పత్తి ఇంకా జరగలేదని పేర్కొన్నారు. కాని ఈ పప్పుల ఉత్పత్తి పెరుగడం చాలా తక్కువగా ఉండటానికి కల సాంకేతిక, ఆర్థికకారణాలను కనుగొని, అవసరమైన నివారణ చర్యలు తీసుకుంటున్నారు.

1977—78 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 1256 లక్షల టన్నులు. అది 1975—76 లోని రికార్డుస్థాయి ఉత్పత్తి కన్నా 460 లక్షల టన్నులు ఎక్కువ. ఉత్పత్తి పెరుగడానికి అధిక కారణాలున్నాయి. వాటిలో ముఖ్యమైనది సాగుబడికి తెచ్చిన ప్రాంతం 1977—78 లో 26 లక్షల హెక్టార్లకు పెరిగింది. ఎరువుల వాడకం పెరుగడం కూడా ఉత్పత్తి ఎక్కువ కావడానికి తోడ్పడింది.

1978—79 ఖరీఫ్ అదనులో వరదల వల్ల 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు నష్టమైనప్పటికీ ఈసారి కూడా పంట పుష్కలంగా పండే అవకాశం కనబడుతున్నది.

రామస్వామి రాజీనామా: శాసనసభలో ప్రకటన

హైదరాబాదు, మార్చి 25: ఆరెంజ్ బడ్జెటు సమావేశం వారిదాదా వరకూ గా అనగా రేపు సోమవారంనాడుగాని, మంగళవారంనాడుగాని రాజీనామా చేసిన మున్సిపల్ శాఖామంత్రి శ్రీ గోళ్ల రామస్వామి శాసనసభలో తమ రాజీనామా పై ప్రకటన చేస్తారు.

అభినందన సభ

హనుమకొండ, మార్చి 26: ఇటీవల వరంగల్ బట్టల పర్యాటక సంఘం తరఫున చేనేత సహకార సంఘం హైదరాబాద్ అప్కో అధ్యక్షులు శ్రీ యం. ఎస్. ఉపాధ్యక్షులు శ్రీ చిలువేరు బ్రదర్స్ బోర్డుమెంబరు మన్నాయిల్ల పండయ్యగారు వంతం పోచయ్యకు, గడ్డం విశ్రాంతాకు అప్కో ఎంప్లాయీస్ యూనియను అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశం అధ్యక్షతన సన్మాన సభ జరిగింది. (స్వ. వి.)

'గుర్రపుడెక్కలు'తో ఇంధనం

న్యూఢిల్లీ, మార్చి 25: మార్చ్ రక్షిణి ఇంధనంగా పూర్తుబానికి ఉత్తమ సాధనం ఎక్కడపడితేఅక్కడ దొరికే కలుపు మొక్క "గుర్రపు డెక్క" అని భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థకు చెందిన ఇద్దరు సైంటిస్టులు తెలిపారు.

మన దేశంలో పెరుగు తున్న నీటిలో 200 లక్షల టిట్లు, కిరోసిన్‌కు సమానమైన ఇంధన శక్తి దించుకోవచ్చునని డా. కె. జి. రెడ్డి, డా. జి. ఎస్. సైరోహి చెప్పారు.

50 లక్షల ఎకరాలలో ఈ కలుపుమొక్కలు పెరుగుతున్నాయని, ఒక హెక్టారు భూమిలో ఏడాదికి దీనివలన దాదాపు 200 టన్నుల చెత్త తయారు అవుతుందని ఇటీవల లక్నోలో ముగిసిన "వ్యవసాయం రంగంలో సౌరశక్తి" అనే సదస్సులో వారు చెప్పారు. ఒక కిలోగ్రాము చెత్తవలన 70 శాతం మెథాన్ ఉన్న 350 లీటర్ల వరకు బయోగాసు ఉత్పత్తి అవుతుందని వారు వివరించారు.

మన దేశంలో లభించే గుర్రపు డెక్కల ఇంధనం విలువ దాదాపు 200 లక్షల టిట్లు కిరోసిన్‌కు సమానమని ఆ సైంటిస్టులు లెక్కలు కట్టారు.

ప్రకృతిపై యుద్ధం



జీవనరక్షా పతకాలు

న్యూఢిల్లీ, మార్చి 25

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి యిద్దరికి సర్వోత్తమ జీవన రక్షా పతకాలను, నలుగురికి ఉత్తమ జీవన రక్షా పతకాలు, 27 మందికి జీవన రక్షా పతకాలు ప్రకటించారు.

మనుషుల ప్రాణాలు రక్షించడంలో ధైర్య సాహసాలను ప్రదర్శించినవారికి ఈ పతకాలు (అవార్డులు) యివ్వబడుతున్నవి.

మచిలీపట్నం వాస్తవ్యులు శ్రీ తుమ్మల శ్రీరామచంద్రరావుకు జీవన రక్షా పతకం యిస్తున్నట్లు ప్రకటింపబడింది.

వాషింగ్టన్‌కు సాదత్ ఆగమనం

వాషింగ్టన్, మార్చి 25: సోమవారంనాడు ఇజ్రాయిల్‌తో శాంతి ఒప్పందంపై సంతకం చేయటానికిగాను ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్ సాదత్ ఇక్కడకు వచ్చారు.

అమెరికా నిర్వహణాధ్యక్షుడు కృషి చేసి అమోదించిన సమస్యను నెరవేర్చటానికి సహాయపడినందుకు శ్రీ సాదత్ నర్మిందారు. మధ్యప్రాచ్య శాంతి రాయబారాలు చాలా క్లిష్టమైన సన్నివేశాలు చేరే అవకాశం ఉందని కూడా ఆయన హెచ్చరించారు.

"శాంతి జాయికులు కార్టర్— సాదత్" అని ఈజిప్టు కొందాలలో వందలాది ప్రజలు ఈజిప్టు అధ్యక్షునికి స్వాగతం పలికారు. శాంతి ఒప్పందం వివరాలు గురించి కైరోకు వాళ్ళతో కార్యదర్శితో నేటిలో తిరిగివెళ్ళగలం చర్చలు ఆరంభిస్తాయి. ఉంటుంది సంవత్సరం. మధ్యప్రాచ్యం న్యూయార్క్ నుంచి ఇజ్రాయిల్ ప్రధానమంత్రి శ్రీ బెగిన్ ఇక్కడకు వచ్చారు.

రాజధానిలో సెంట్రల్ ఎక్సైజు అధికారులదాడులు

హైదరాబాద్, మార్చి 25: కర్ఫ్యూ, సెంట్రల్ ఎక్సైజ్ (నిరోధక విభాగం) అసిస్టెంట్ కలెక్టరు శ్రీ కె. పార్థసారథి నేతృత్వంలో అమీర్‌పేట నిరోధక విభాగం అధికారులు రాజధానిలో ఇటీవల దాడులు జరిపారు.

ఒక మండుటు ఫ్యాక్టరీపై దాడి చేసి రు. 2,160 ల విలువ చేసే మందులను స్వాధీన పరచుకొన్నారు. బాలానగర్‌లో జరిపిన దాడులలో ఒక మెట్రోఫ్యాక్టరీలో తయారయిన రు. 36,700ల విలువ చేసే 'రోటమెట్రోనో'ను కూడా పట్టుకొన్నారు. ఒక అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ ఆకస్మిక తనిఖీ చేసి దాదాపు రు. 500ల విలువ చేసే 48 గ్రోసుల అగ్గిపెట్టెలను టప్పల్‌లోని ఒక ఆయిల్‌మిల్లు నుండి రు. 32 వేల విలువ చేసే 46 బారెల్స్ నూనెను పట్టుకొన్నారు.

సెంట్రల్ ఎక్సైజు నిబంధనలు అతిక్రమించినందుకు ఈ సోదాలు నిర్వహించి నేరస్థులపై కేసులు నమోదు చేశారు.

జలీల్ పాషా సన్మాన సంఘం

హైదరాబాదు, మార్చి 25: ఉర్దూ అకాడమీ సభ్యుడుగా నియమించబడిన మేనల్ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ జలీల్ పాషను సన్మానించటానికి వరంగల్ జిల్లా ఎస్. ఎస్. యు. సి. అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఎస్. ఆర్. కె. ప్రసాద్ అధ్యక్షతన ఒక సన్మాన సంఘం ఏర్పాటైంది. 28 సాయంత్రం హనుమకొండ టౌన్ హాలులో సన్మానసభ ఏర్పాటు చేయబడింది.

రవాణా శాఖ కార్యాలయాలలో తెలుగు వాడకం

హైదరాబాద్, మార్చి 24: అధికార భాషా కమిషను అధ్యక్షులు శ్రీ సండేమాతరం రామచంద్రరావు మార్చి 22న రవాణాశాఖ కమిషనరు కార్యాలయాన్ని సందర్శించి ఆ శాఖ కమిషనరు శ్రీ కె.ఎ.వి. సుబ్రహ్మణ్యంతోను, యితర అధికారులతోను ఆ శాఖకు చెందిన కార్యాలయాల్లో తెలుగు వాడుక గురించి చర్చలు జరిపారు. కమిషనరు ఆ శాఖలో ఉపయోగించే దాదాపు 100 వరకు ఫారాలు ఇంగ్లీషు, తెలుగు భాషలలో కలిపి ముద్రించాలని, తెలుగు ఉద్యోగులందరూ ఇబ్బంది ఏదీ

తూర్పు రైల్వేకు ఈ ఏడాది రు. 58 కోట్లు ఆదాయం: జీఎం వివరణ

విశాఖపట్నం, మార్చి 25: తూర్పు రైల్వే పరిధిలో ఆగ్నేయ రైల్వేకు 58 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని తూర్పు రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం. డి. పేషర్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

గత సంవత్సరంలో ఆగ్నేయ రైల్వేకు రు. 85 కోట్ల ఆదాయం వచ్చిందని, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలలో బస్సుల సమ్మెతో కారణంగా ప్రయాణికులతోపాటు సరుకుల రవాణా కూడా తగ్గి తద్వారా ఆదాయం తగ్గిందని, అందువల్ల ఆదాయం తక్కువగా ఉందని శ్రీ పేషర్ తెలిపారు.

ఈ నిధుల ప్రయోజనాలు విశాఖపట్నం 27 లక్షల 50 వేల రూపాయల మేర పెట్టుబడి పథకంలో శ్రీ పేషర్ పేర్కొన్నారు.

ఈ సంవత్సరంలో ఈ రైల్వే వేసవి ప్రయాణికుల కోసం ప్రత్యేక రైళ్లను నడిపి సుమారు 6 మిలియన్ల (60 లక్షల) ప్రయాణికులకు వీలు చేయడం జరిగిందని వివరించారు. వీరు తమ వాడలు బయలుదేరి తిరుగు ప్రయాణం చేసే సమయం కనీసం నిల్వలు లేకపోవడం వల్ల తమ ఆదాయం కోల్పోయారని ఆయన తెలిపారు. ఇదే విధంగా సరుకుల రవాణా కూడా ఆశించిన స్థాయిలో లేదని, అయినప్పటికీ ఆగ్నేయ రైల్వేకు ఆదాయం పెరిగిందని శ్రీ పేషర్ అన్నారు.

విశాఖపట్నానికి దివిసీమ తుఫాను వల్ల వచ్చిన నీరు, ఉప్పునీరు, పంటలకు జరిగిన నష్టాలను ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, ఈ పథకంలో ఇప్పటికే 18000 పైగా వ్యాగన్ల సరుకు రవాణా చేసి మంచి తరలింపులను ఆయన పేర్కొన్నారు.

ఇదివరకెన్నడూ లేని వ్యాగన్ల సరఫరా వేసి, విశాఖపట్నం రేవులు తిరుగుతి అయిన కోకింగ్ బొగ్గును తరలించేందుకు అధిక ప్రాధాన్యతలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఒక్కొక్కదానికి 25 టన్నుల సామర్థ్యంగల 282 వ్యాగన్లను ఇంతవరకూ కోకింగ్ బొగ్గును ఎగుమతి జరిగిందని ఆయన తెలిపారు.

—:o:—

వాషింగ్టన్‌కు సాదత్ ప్రయాణం

కైరో, మార్చి 25: ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ వాషింగ్టన్‌కు వెళ్లారు.

అమెరికా అధ్యక్షభవనంలో సోమవారం నాడు ఈజిప్టు—ఇస్రాయిల్ శాంతి సంధిపై శ్రీ సాదత్, ఇస్రాయిల్ ప్రధాని శ్రీ బెగిన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్ సంతకాలు చేయగలరు.

ఇండియన్ బాంక్ సిబ్బంది నిర్ణయం

మద్రాసు, మార్చి 25: హిందీ ప్రాంతాలలో హిందీయేతర బ్యాంకులు ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని 15 రోజులలోగా ఉపసంహరించుకోని పక్షంలో పెక్కులు, డిమాండు డ్రాఫ్టులు, ఉత్తరాలు ఫైళ్లు —హిందీ అక్షరాలు గలవి—ముట్టుకోరాదని వాటి సంగతి చూడరాదని ఇండియన్ బ్యాంకు సిబ్బంది సంఘం నిర్ణయించింది. కేంద్ర విద్యామంత్రి శ్రీ పి. సి. పంత్‌కు వ్రాసిన లేఖలో సంఘం అధ్యక్షులు శ్రీ వెల్లయ్య ఈ నిర్ణయం అమలు జరిగితే హిందీయేతర ప్రాంతాల ప్రజల ప్రయోజనాలకు భంగం కలుగుతుందని సూచించారు. చాలామంది ఆంగ్లం మాత్రమే నేర్చి వున్నందున, హిందీ ప్రాంతాల ప్రజలతో తమ పనులు సాగించుకోగలుగుతున్నారని వివరించారు.

పార్వతీపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

Rc.No.1956/79E1, dt.19-3.79

పార్వతీపురం పురపాలక సంఘమునకు 14,000 టీకర్ల సామర్థ్యము గల నీళ్లట్యాంకరును సరఫరా చేయుటకుగాను నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లు తే. 18.4.79ది సాయంకాలం 4.00 గంటలలోగా కమీషనరువారికి చేరునట్లు కొరబడుచున్నవి. టెండర్లు ఆదే రోజున అప్పటికి పోటెత్తిన టెండరు దాఖలు సమక్షమున సాయంకాలం 4.30 గంటలకు కమీషనరు వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచే గాని తెరువబడును. టెండరు ఫారం రూ. 15.25లు తే 16.4.79ది సాయంకాలం 5.00 గంటలలోగా ఆఫీసునందు చెల్లించి పొందవచ్చును. టెండరు ధరావతు రు. 1175 లు తే. 17.4.79ది సాయంకాలం 5.00 గంటలలోగా ఆఫీసునందు చెల్లించబడు టకేసు. చెక్కులు స్వీకరించబడవు. సరతులు కల మరియు గడువు పొడించని టెండర్లు తిరస్కరించబడును. ప్రభుత్వ అవు దినములలో టెండరు ఫారములు అమ్మబడవు. మిగతా వివరములు ఆఫీసు పనివేళలు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం.) పి. వెంకటేశ్వరరావు,
కమీషనరు
పార్వతీపురం, పురపాలక సంఘం.

సింగరేణి కాలరీస్ మహిళా కళాశాల వార్షికోత్సవంలో రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ ఎస్. తాతారావు ప్రసంగిస్తున్న దృశ్యం. కాలరీస్ మేనేజింగ్ డైరక్టరు అధ్యక్షత వహించారు. శ్రీమతి కమ్మారి స్వాగతం పలకగా, ప్రిన్సిపాల్ కమ్మారి ఆన్నీ నివేదిక చదివారు. శ్రీమతి సత్యవతిఆప్రీ బహుమతులు పంచిపెట్టారు.

పాకిస్తాన్‌లో నవంబరు 17న సార్వత్రిక ఎన్నికలు: జియా

న్యూఢిల్లీ, మార్చి 25: పాకిస్తాన్‌లో సార్వత్రిక ఎన్నికలు నవంబరు 17న జరుగుతాయని చీఫ్‌ప్రభుత్వాధ్యక్షులు జనరల్ జియా ఉల్ హక్ ప్రకటించారు. సైనికదళాల సంయుక్త విన్యాసాల సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. 'పాకిస్తాన్ దినోత్సవం' జరుపుకుంటూ ఇవాళ పరేడ్ జరిగింది. 1940 లో లాహోరులో జరిగిన అఖిల భారత ముస్లింలీగ్ సమావేశం భారత ఉపఖండం ముస్లింలకు విడిగా మాతృభూమి ఏర్పడాలని కోరింది.

ఎన్నికల ప్రచారం దీర్ఘకాలం సాగదని, ఎన్నికల నూతన నిబంధనలు త్వరలో ప్రకటించబడుతాయని చెప్పారు.

పార్లమెంటుకు, రాష్ట్ర శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతాయని జనరల్ జియా తెలియజేశారు.

నాలుగు రాష్ట్రాలకు ప్రస్తుత ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థల ప్రాతినిధ్య ఇస్లామీకరణలను ప్రవేశపెట్టడానికి తాము జరుపుతున్న కృషిని సవాలుచేసే రాజకీయ పార్టీలను నిషేధిస్తానని జనరల్ జియా అన్నారు. ప్రధానంగా నామినేషన్ల నుద్దేశించి ఆయన ఈ మాట అన్నట్లు భావించబడుతోంది.

అంతర్గత సమస్యల పరిష్కారానికి మార్గంగీతాపఠనం

న్యూఢిల్లీ, మార్చి 25: అంతర్గత సమస్యలలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు గీతా పఠనం వల్ల తనకు ఆధ్యాత్మిక బలం చేకూరుతూ ఉండటమే కాకుండా పరిష్కార మార్గం కూడా కనిపించేదని ప్రధాని మురార్జీ దేశాయ్ అన్నారు.

ఢిల్లీ విశ్వ విద్యాలయం గీతోపదేశం మీద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతాధ్యయనాన్ని విద్యా ప్రణాళికలో చేర్చితే బాగుండునని అభిప్రాయపడ్డారు. కాని అది ఐచ్ఛిక పాఠ్యాంశంగా మాత్రమే ఉండాలని ఆయన కోరారు. దాన్ని ప్రవేశపెట్టడంలో ఏవిధమైన కొత్త సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయన హెచ్చరించారు.

వాహనాల తరగతుల సంక్షేమసంఘం హర్షం

హైదరాబాదు, మార్చి 25: రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగుల సమష్టి కార్యాచరణ సంఘం మధ్య ఒప్పందం కుదిరినందుకు వెనకబడిన తరగతుల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం సంతోషం వ్యక్తం చేసింది.

కార్యవర్గ సమావేశం ఈనెల 18న ఇక్కడ జరిగింది. వెనకబడిన తరగతులకు రిజర్వేషన్లను ఉపసంహరించాలనే ప్రభుత్వ ప్రయత్నాన్ని గురించి కార్యవర్గం చర్చించింది. సుప్రీంకోర్టు తుది తీర్పు ఇచ్చే వరకు ఈ రిజర్వేషన్లను కొనసాగించాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

మే 12, 13 తేదీలలో జరిగే వెనుకబడిన తరగతుల రాష్ట్ర స్థాయి సమావేశానికిగాను లక్ష్యాల సంసాధన ఏర్పాటు చేసేందుకు మున్నూరుదాసు హాలులో ఈనెల 24న జంటనగరాలలోని జిల్లాశాఖల సభ్యులతో ఒక సమావేశాన్ని జరుపాలని కార్యవర్గం నిర్ణయించింది.

జలీల్ పాషా కృషి: విద్యామంత్రి ప్రశంస

హైదరాబాద్, మార్చి 25: "యువజన నాయకుడు శ్రీ జలీల్‌పాషా ఉర్దూ భాషాభివృద్ధికి తీవ్రమైన కృషి చేస్తున్నారు. ఆ భాష నివసించే ప్రాంతాలలో సమస్యలన్నిటికీ ఆచరణ యోగ్యమైన పరిష్కార మార్గాలు ఆయనకు తెలిసినంతగా మరొకరికి తెలియవు. 'ఉర్దూ ఉత్సవం' జరపాలని ఆయన సంకల్పించారు. దానికి అందరూ తోడ్పడితే నిజమయినంతం అవుతుంది" రాష్ట్ర విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రామరెడ్డి శ్రీ జలీల్‌పాషాను అభినందించారు.

శ్రీ పాషా ఉర్దూ అకాడమీకి సభ్యులుగా నామినేటు అయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక రిట్జ్ హోటల్‌లో ఆయనకు యువకులు విద్యార్థులు అభినందన సభ ఏర్పాటుచేశారు. విద్యామంత్రి శ్రీ వెంకట్రామరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

జంటనగరాలలో వివిధ భాషా పండితులు, మేధావులు, విద్యార్థి నాయకులు, యువజన సంఘాల నాయకులు హాజరయ్యారు. అడ్వొకేట్ జనరల్ ఎ. లూథ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఆనందరావు వర్మ అధ్యక్షత వహించారు. ముంతాజ్ కాలేజ్ విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షులు శ్రీ సజ్జాద్ హుస్సేన్ సభికులకు అభినందనం చెప్పారు. సమావేశంలో ప్రసంగించిన ప్రముఖులలో సర్వశ్రీ పి. ఎస్. ఆలీఖాన్, వెంకట్రామణ నాయనా రాయణాయాదవ్, పి. హెచ్. మహ్మద్ ఇసాక్ హష్మీ సోహన్‌లాల్ కడాల్ వెంకటాచారి శ్రీధరకృష్ణరాజ (తూ. గో. జిల్లా) శ్రీ ప్రసాద్ (వరంగల్లు) శ్రీమతి ఆనందరావం శ్రీ ఆనృపరెడ్డి శ్రీ సుహేందర్ శ్రీ నాగేశ్వర్ యాదవ్ శ్రీ ఎం. వి. వి. రెడ్డి ఉన్నారు.

శ్రీ జలీల్ పాషా తమ ఆశయాలను జరుపుతున్న కృషిని సముచితంగా తెలిసి అభినందనలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శ్యాం సుందర్ వందన సమర్పణ తెలిపారు.

ఇజ్రాయెల్ ఉనికిని గుర్తిస్తే పి.ఎల్.ఒ.తో నేరుగా చర్చలు

వాషింగ్టన్, మార్చి 25: పాలస్తీనా చర్చలు నెలలోజరిగే ప్రారంభ మవుతాయి. అవి జయప్రదం కావాలంటే పాలస్తీనియన్లు ఇతరులు ఇచ్చే సహకారంపై ఆధారపడి వుంటుంది" అని చెప్పారు.

అణ్వస్త్రాలు సేకరించే ఉద్దేశం లేదు: పాక్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 25: సమాధానంలో అధ్యక్షుడు జియా పైవిధంగా పేర్కొంటూ అణ్వస్త్రాలను సేకరించుకునే, లేక మైన హామీ యిచ్చారని శ్రీ వాజపేయి వెల్లడించారు.

పాకిస్తాన్ అణుశక్తి కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాలకు ఉద్దేశించబడిందనీ పాక్ అధ్యక్షుడు జియా ఉల్ హక్ ప్రధాని మురార్జీదేశాయ్‌కి హామీ యిచ్చారు.

విదేశాంగ మంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి ఈ విషయాన్ని నేడు శ్రీ లతీఫ్ జకరియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాజ్యసభలో తెలియ చేశారు.

అణు పేటెంట్ పరీక్షలు నిర్వహించే శక్తిని పదునుకూర్చుకోవటానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదన్న వార్తలను చూచిన మీదట, ఈ వార్తల పట్ల ఆందోళన ప్రకటిస్తూ ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ అధ్యక్షుడు శ్రీ జియాకు ఒకలేఖ వ్రాశారనీ ఆ లేఖకు ఇచ్చిన

వియత్నాం భూభాగంపై చైనా సైనికులు లేరు

పెకింగ్, మార్చి 25: సరిహద్దు సంఘర్షణ పరిణామంగా వియత్నాంకు గత్తం చేసిన ప్రాంతాలలో ఎక్కడా చైనా సైనికులు ఎవరూ లేరని సమర్థనా వార్తా సంస్థ ప్రకటించింది.

అఫ్గనిస్తాన్: రష్యాకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 25: అఫ్గనిస్తాన్ అంతరంగిక వ్యవహారాలలో సైనికం ప్రమేయం పెట్టుకుంటే అది చాలా తీవ్రమయిన విషయంగా పరిగణిస్తామని, సైగా ఇది ఆ ప్రాంతంలో స్థిరత్వం దెబ్బతినడానికి కారణమవుతుందనీ అమెరికా రష్యాను హెచ్చరించింది.

అఫ్గన్ తిరుగుబాటుదార్లకు అమెరికా సహాయం చేస్తుందన్న సోవియట్ ఆరోపణలను త్రోసిపుచ్చుతూ గత కొద్దిరోజులుగా రష్యన్ రవాణా విమానాలు ఎక్కువగా అఫ్గనిస్తాన్‌కు చేరుకుంటున్నాయని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఆ శాఖ ప్రతినిధి శ్రీ హోడ్జింగ్ కార్టర్ మాట్లాడుతూ సైనిక సామగ్రిని మరింత త్వరగా సరఫరా చేసే పథకంలో ఇది భాగమేనని వర్ణించారు. ఇప్పుడు సుమారు వేయి మంది రష్యన్ సైనిక సలహాదారులు అఫ్గనిస్తాన్‌లో తిష్ట వేసి వున్నారని తెలిపారు. అయితే పోరాటంలో పాల్గొనగల సైనికులు కూడా దిగినట్లు వార్తలు అందలేదన్నారు.

'విక్రాంత్' విమాన వాహక నౌక ఆధునికీకరణ

విశాఖపట్టణం, మార్చి 25: భారత నౌకాదళ విమాన వాహక నౌక "విక్రాంత్" నిర్మాణంలో వచ్చే రెండేళ్లలో మార్పులు జరుగుతాయి. పూర్తిగా ఆధునిక పద్ధతులలో తీర్చిదిద్దబడుతుంది.

అడ్మిరల్ శ్రీ ఆర్. ఎల్. పెరీరా ఈ విషయం విలేకరులకు తెలిపారు. వాహక నౌకను సమకూర్చుకోవడానికి సంబంధించిన లాంచనాలన్నీ త్వరలో పూర్తి అగలవన్నారు. విదేశీ దండయాత్ర ప్రమాదాన్ని ఎదుర్కోగలగడమే గాక దేశ నౌకాదళ, అర్థిక ప్రయోజనాలను కూడా రక్షించుకునే సామర్థ్యం మన నౌకాదళానికి కలదని స్పష్టం చేశారు.

దొంగలపై యు.పి. పోలీసుల దాడి

లక్నో, మార్చి 25: ఉత్తర ప్రదేశ్ పోలీసులు గత నెలలో బందిపోటు దొంగలపై 306 సార్లు దాడులు జరిపి 32 మందిని గాయపరచగా 1348 మందిని పట్టుకున్నారు.

2 వేలకు పైగా తుపాకులు, పెద్ద మొత్తములో మందుగుండు సామాన్లు పోలీసువారికి స్వాధీనం తయ్యాయి.

నేర నిరోధక ఉద్యమాన్ని గత నెలలో యు. పి. పోలీసులు అమలుపెట్టిన ఫలితంగా ఇంతమంది దొంగలను పట్టుకోవడం జరిగింది.

NAYUDU SAVINGS VISAKHAPATNAM

చందా గ్రూప్
17 వ డ్రా ఫలితములు

18—3—79వ తేది సాయంకాలం 4గంటలకు విశాఖపట్నం నాయుడు సేవింగ్స్ హాల్‌లో టెండర్లు, విజేతలు హాజరుకాగా పెద్దలతమక్షమున జరిగిన డ్రా ఫలితములు క్రింది విధముగా ప్రకటించబడినవి.

2వ క్లాసు ప్రకారం: రు 1000 × 2 బహుమతులు
రిజిస్టర్డ్ నెం (1)06812 (2) 14981
14వ క్లాసు ప్రకారము రు 50 × 50 బహుమతులు
రిజిస్టర్డ్ నెం (1) 00853 (2) 05095 (3) 06675 11345 (5) 15614 (6) 16402 (7) 17314 (8) 17780 (9) 18606 (10) 27202
14వ క్లాసు ప్రకారము ప్రకటించిన నెంబర్లకు మరియు ఆ నెంబరుకు ముందు, 2 నెంబర్లకు వెనుక, 2 నెంబర్లకు కూడా రు 50 చొ.చ ప్రైజు బహుమతులు

మేనేజర్ నాయుడు సేవింగ్స్,
విశాఖపట్నం — 1.

ఎలక్షన్ డ్రాలు లోటరీ ప్రకటించబడినవి.
ఇది ఒక ప్రమాణ పత్రము

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు Rc. No. E7—9926/79 Dt. 22—3—79

ఈ దిగువ తెలియపర్చిన పనులకు నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారికి 12—4—79 సా. 3—00 గంటలలోపు అందుపరిచి దాఖలు చేసుకొనవచ్చును. పదరు టెండర్లు ఆదేరోజు కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారిచే సా. 3—30 గంటలకు మున్సిపల్ ఆఫీసు వంటు తెరువబడును. ఏ టెండరునైనను కేవలమ్ టెండర్లను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు కన్సిల్/కాంట్రాక్టు కమిటీ అధికారము కలిగియుంటుంది. టెండరు ఫారములను, ప్రతి పటమురకు ఎదురుగా తెలిపిన రేటిచే మున్సిపల్ ఖజానాలో చెల్లించి 10—4—1979 సా. 3—00 గంటల వరకు పొందవచ్చును.

కాంట్రాక్టు డాకుమెంట్లను ఏ పనికోసమైనా ఒకటి పనివేళలలో మున్సిపల్ ఇంజినీర్ వారి ఆఫీసునందు చూడవచ్చును.

క్ర.నెం.	పని పేరు	అంచనా మొత్తం	టెండరు డిపాజిటు	తక్కువగా డిపాజిటు	టెండరు ఫారం ధరలు
		రు.	రు.	రు.	రు.
	1979 — 80 సంవత్సరమునకు, పటిక సరఫరా చేయుట. (E7—/79)	124500	3113	3112	25
2.	1979—80 సం. నకు స్టీలుతో బ్లీచింగ్ పౌడరు సరఫరా చేసి తెలిపి యుచ్చుట.	98600	2500	2500	25
3.	1979—80 సం. నకు క్లోరిన్‌గాస్ సరఫరా చేయుట. (బి) విజయవాడ మున్సిపల్ హెడ్ వాటర్‌వర్క్స్ నుంచి కొవ్వూరు ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్‌వరకు మరియు కొవ్వూరునుంచి విజయవాడకు సీలింగర్లు రవాణా చేయుట.	10400	260	260	15
4.	కొబ్బరి మొక్కలు సరఫరా చేయుట. (Rc.E7—42840/79)	4000	100	100	10
5.	పి. జి. రోడ్‌రోలర్ నెం. 8967కు రిపేర్లు చేయుట.	2400	60	60	[illegible]
6.	APK 3715 నిటి లారీకి రిపేర్లు (E7...—/79)	5900	150	150	10
7.	పి. పి. మిక్సర్‌కు రిపేర్లు (E7—3286—/79)	7700	180	180	10
8.	1 టవుసు ఏరియాలోని స్కూళ్లకు మంచినీటి కొళాయిలు వేయుటకు 3/4" జి. ఐ. పైపులు, స్పెషల్స్ సరఫరా చేసి, డెలివరి యిచ్చుట. (E5—2738/79)	5700	135	135	10
		6200	155	155	10

(సం) జి. సూర్యయ్య,
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు,
విజయవాడ మున్సిపాలిటీ. విజయవాడ.

మున్సిపల్ ఆఫీసు,
విజయవాడ, తే. 22.3.79.

మూలికాకల్పమైన
అగ్నిబాణ హరడే
జీర్ణ శక్తికి మంచిది

కర్చీ 29 బిడుదలకు
బంగారు చెల్లెలు
ముక్కామల కృష్ణమూర్తి
కృష్ణకుమారి
రమణారెడ్డి
రాజబాబు
రమాప్రభ
రాజనాల
రాజశ్రీ
రాజేంద్రప్రసాద్
రాజేంద్రకుమార్
రాజ్యలక్ష్మి
రాజ్యం
రాజ్యశ్రీ
రాజ్యసుధ